ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

9493175631, 9908327950

7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



## నిజామాబాద్

మంగళవారం, 23, జులై 2024 | 4 పేజీలు


## ప్రజావాణికి 91 ఫిర్యాదులు



4లో..




# వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడవద్దు

**నిజామాబాద్, జులై 22 ప్రజా జ్యోతి (బ్యూరో):** నిజామాబాద్ నగరంలో వాహనాలు నడిపే వాహన చోదకులు సెల్ ఫోన్ మాట్లాడుతూ,రాంగ్ రూట్ లో వాహనాలు నడుపుతున్నారని, దీనివల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి నగరంలో 18 చోట్ల రాంగ్ రూట్ లో వాహనాలు నడుపుతున్నారని సిపి కాల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇక నుండి రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.నగరంలో కుమార్ గల్లీ నుండి గాంధీ చౌక్ వరకు, శ్రీదేవి టాకీస్ రోడ్డు నుండి పూసల గల్లీ వరకు, పూసల గల్లీ నుండి మమత పాయింట్ వరకు,ఎల్వీఆర్ షాపింగ్ మాల్ నుండి మమత పాయింట్ వరకు,గౌతమి కాలేజ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి,బాస్టాండ్ వరకు,పాత మనోరమ దవాఖాన నుండి సాయి మెస్,బిఎస్ఎన్ఎల్ వరకు,బిఎస్ఎన్ఎల్ నుండి హరిచరన్ మార్వాడీ వరకు,పోలీస్ కమిషనరేట్ నుండి నిశిత కాలేజ్ వరకు,జిల్లా పరిషత్ ఆఫీస్ నుండి డిఐజి ఆఫీస్ వరకు,కంటేశ్వర్ టి జంక్షన్ నుండి కంటేశ్వర్ శివాలయం వరకు,చంద్రశేఖర్ కాలనీ నుండి కంటేశ్వర్ టి జంక్షన్ వరకు,గూపన్ పల్లి కమాన్ ఎదురు నుండి కృష్ణ మందిర్ టెంపుల్ మారుతి నగర్ వరకు,శ్రీరామ గార్డెన్ నుండి గంగాస్థాన్ ఫేస్ 2 వరకు,ఎల్లమ్మ గుట్ట నుండి ప్రగతి ఆసుపత్రి వరకు,ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ నుండి పూలంగ్ వరకు,ప్రగతి ఆసుపత్రి నుండి పాస్పోర్ట్ ఆఫీస్ జంక్షన్ వరకు,ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు నుండి ఆర్ ఆర్ చౌరాస్తా వరకు,మల్లపల్లి చౌరస్తా నుండి బోధన్ రోడ్డు వరకు ఈ దారులలో రాంగ్ రూట్ డ్రైవింగ్ ఎక్కువగా చేస్తున్నారాని,తక్షణమే ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,స్పెషల్ డ్రైవ్ కండక్టు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీస్ స్టేషన్లో వన మహోత్సవం

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 22 :**
వన మహోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎస్సై ఈ సాయన్న అన్నారు. సోమవారం రెంజల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి ఎస్సై నాటారు. ఉపాదాన్ని పథకంలోని భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 75వ వనమహోత్సవం పురస్కరించుకొని, మొక్కలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నాటి, వాటిని సంరక్షించి కాలుష్య నివారణకు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, ఏపీవో రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ శోభన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బదిలీపై వెళ్లిన కార్యదర్శికి ఘనంగా సన్మానం

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 22 :**
మండలంలోని ధూపల్లీలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సాయిలు బదిలీపై వెళ్లడంతో గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. సోమవారం గ్రామంలోని మీ కోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో గ్రామ యువతతో కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. విధి నిర్వహణ సమయంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాడని, ఆయన బదిలీపై వెళ్తున్న చోట కూడా మంచి పేరును సంపాదించుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.



# నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్స్ గా ప్రమోషన్స్







**ప్రమోషన్ పొందిన వారిని అభినందించిన పోలీస్ కమీషనర్**

**నిజామాబాద్, జులై 22 ప్రజా జ్యోతి (బ్యూరో):**
తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశానుసారంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిదిలోని కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబులుగా నలుగురు ప్రమోషన్ పొంది సోమవారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఐ.పి.యస్ కి పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. గత కొంత కాలంగా ప్రమోషన్స్ గురించి ఎదురు చూస్తున్న కానిస్టేబుల్స్ కు హెడ్ కానిస్టేబుల్స్ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని,ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్స్ కు పోలీస్ కమీషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. పదొన్నతి పొందిన వారి వివరాలు:
1. బి. కిషన్ , పి.సి : 1609 – టౌన్ 1 పోలీస్ స్టేషన్
2. సి.అజయ్ కుమార్, పి.సి : 230 – టౌన్ 1 పోలీస్ స్టేషన్
3. బి.సురేష్, పి.సి : 1734 – మోర్తాడ్ పోలీస్ స్టేషన్
4.ఎస్.రవికాంత్ , పి.సి–1724 –సి.ఎస్.బి, నిజామాబాద్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

**బోధన్,జూలై 22 (ప్రజా జ్యోతి) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తాండ రైతులు, కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విశ్వనాథ్,రవిదాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. ఎలక్షన్ల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మొదటి విడతగా ఈనెల 18 న రైతుల ఖాతాల్లో ఒక లక్ష రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విటల్,మేఘ్యు, రవి,టిక్క,మోహన్,నెహ్రూ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ డీఓ కార్యాలయం ముందు

# పోడు రైతుల ఆందోళన

**పోడు రైతుల సమస్యలపై శాసనసభలో చర్చించాలి**

**పోడు భూముల సాధన కమిటీ డిమాండ్**

**బోధన్,జూలై 22(ప్రజా జ్యోతి) :**




చందూర్ మండలంలోని గ్రామాల్లో గిరిజనేతర నిరుపేద రైతులు గత 30 సంవత్సరాలుగా పోడు భూమిని సాగు చేసుకుని జీవిస్తున్నారని, అర్హులైన నిరుపేద పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరుతూ పోడు భూముల సాధన కమిటీ నాయకులు,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్ డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,ఆర్ డీ ఓ అంబదాస్ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోడు భూముల సాధన కమిటీ కన్వీనర్ నన్నేసాబ్ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పట్టాలిచ్చి, గిరిజనేతరులకు మొండి చేయి చూపిందని మండిపడ్డారు.శాసనసభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పోడు రైతుల సమస్యలపై గళమెత్తాలని కోరారు.ప్రభుత్వం పోడు రైతులకు పట్టాలు ఇవ్వకపోతే పోడు రైతుల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు సాయిబాబా, వెంకన్న,హన్మండ్లు, సాయిలు,శ్రీను,సాయి, గంగారం,తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ లో పలువురు బదిలీలు


**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 22 :**
మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలువురులు బదిలీ అయినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటనలు తెలుపుతూ... మండల ఎంపీవోగా పనిచేసిన గౌస్ఉద్దీన్ ను ముపక్ల్ మండలానికి, సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన లక్ష్మిని జిల్లా పరిషత్ కు, అటెండర్ గా పనిచేసిన సురేష్ ను జిల్లా పరిషత్ కు, జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన మమ్మద్ హుస్సేన్ జిల్లా పరిషత్ కు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులులో ఆరుగురు బదిలీ అయినట్లు ఎంపీడీవో తెలిపారు. రెంజల్ మండలంలో ముగ్గురు స్థానాలను మారగా, మరో ముగ్గురు వివిధ మండలాలకు వెళ్లినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.


# సహారా బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి వినతి పత్రం అందజేత

**నిజామాబాద్, జులై 22 ప్రజా జ్యోతి (బ్యూరో):**
సహారా బాధితుల సంఘం సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నీ కలిసి సహారా లో డిపాజిట్ చేసిన డిపాజిటర్ల డబ్బులను కేంద్ర ప్రభుత్వం చెల్లించే విధంగా కృషి చేయాలని సోమవారం ఆయనను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంతో సంప్రదింపులు జరిపి సహారా బాధితులకు న్యాయం చేస్తానని మాట ఇచ్చారు. సహారా లో 12 కోట్ల మంది డిపాజిట్లు చేశారని వారి పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న డబ్బుల్ని చెల్లించకుండా కాలయాపన చేస్తున్న సహారా కంపెనీ తో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం వారి డబ్బులని వారికి చెల్లించే విధంగా కృషి చేస్తానని రాకేష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నరాగౌడ్, నర్సయ్య, నరేందర్, శేఖర్, పూరషోత్తం,గోపి,రమేష్, సాయికుమార్, భూమేశ్వర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో అతిపెద్ద సొసైటీకి ఇంచార్జి చైర్మెన్ నే దిక్కు







**ఎన్నికలు నిర్వహించాలని కమిషనర్ కీ పిర్యాదు చేసిన డైరెక్టర్లు,రైతులు**
**ఇంచార్జి చైర్మెన్ పాలనతో విసిగి పోయిన డైరెక్టర్లు**
**సొసైటీ అక్రమాలపై ఆందోళన చెందుతున్న రైతులు**

**నిజామాబాద్,(ప్రజాజ్యోతి,జులై 22**

మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లాలో అతిపెద్ద సొసైటీ కానీ ఈ సొసైటీకి ఇంచార్జి చైర్మెన్ 6 నెలలుగా కొనసాగుతున్నారు.అప్పటి చైర్మెన్ గోపు లక్ష్మి పదవికి రాజీనామా చేయడంతో డైరెక్టర్లు ఇంచార్జి చైర్మెన్ గా భురోల్ల అశోక్ ను చైర్మెన్ గా ఎన్నుకున్నారు.కానీ ఇంచార్జి చైర్మెన్ 6 నెలల పాలనతో విసిగి పోయామని డైరెక్టర్లు వాపోతున్నారు.6 నెలల పాలనలోనే 18 లక్షల వరకు అవినీతి జరిగిందని సంఘా సొసైటీ సభ్యులు,రైతులు ఆందోళన చెందుతున్నారు. కమిషనర్ కు డైరెక్టర్ల పిర్యాదు ఇంచార్జి చైర్మెన్ పాలనను తొలగించి చైర్మెన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలని డైరెక్టర్లు కమిషనర్ కు పిర్యాదు చేయడం జరిగింది.కమిషనర్ నిజామాబాద్ డిసిఓను కలిసి పిర్యాదు చేయాలని తెలిపారు.డైరెక్టర్లు డిసిఓ కు సోమవారం పిర్యాదు చేశారు. ఇంచార్జి పాలనతో విసిగి పోయిన డైరెక్టర్లు 6 నెలలుగా ఇంచార్జి చైర్మెన్ పాలనతో విసిగి పోయామని డైరెక్టర్లు వాపోయారు.త్వరలో కొత్త చైర్మెన్ కు ఎన్నికలు నిర్వహించాలని డైరెక్టర్లు కోరుతున్నారు.ఇంచార్జి చైర్మెన్ పాలన సరిగ్గా లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారని డైరెక్టర్లు తెలిపారు.రైతులకు ఎరువులు సరిగ్గా అందక ఇబ్బందులు ఎదుర్కొన్నరని తెలిపారు. సొసైటీ అక్రమాలపై రైతుల ఆందోళన సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై రైతులు ఆందోళన చెందుతున్నారు.జిల్లాలో అతి పెద్ద సొసైటీ నీ అక్రమాల సొసైటీగా మార్చారని రైతులు ఆనోటా ఈనోటా చెప్పుకుంటున్నారు.రైతుల సొమ్ము తిన్న అక్రమార్కులను వదిలిపెట్టవద్దని రైతులు అధికారులను కోరుతున్నారు.

## జీవనభృతికై బోధన్ లో బీడీ కార్మికుల ర్యాలీ,ధర్నా




**బోధన్,జులై 22 (ప్రజా జ్యోతి) :** జీవన భృతికై బోధన్ పట్టణంలో బీడీ కార్మికులు ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యూ) ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీతో మహాలక్ష్మీ మందిరం నుండి శర్బతి కెనాల్,అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీఓ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి ఆర్డీఓ కు వినతి పత్రంతో పాటు వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి బీడీ కార్మికులకు చేసిన వాగ్దానం ప్రకారం రూ 4016 రూపాయాల జీవన భృతి ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టీ యూ) జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ మాట్లాడుతూ గతంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండగా బీడీ కార్మికులందరికీ జీవనభృతిని ఇస్తానని చెప్పి,కటాఫ్ డేటును తొలగించకుండా 2014 ఫిబ్రవరి 28 తరువాత పిఎఫ్ నంబర్లు కలిగిన వారికి ఇవ్వకుండా మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీని మొన్నటి ఎన్నికల్లో ఓడించారన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి బీడీ కార్మికులు గెలిపించాలని,రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో బీడీ కార్మికులకు అందరికీ ఇస్తున్న జీవనభృతిని 2016 నుండి 4016 రూపాయలకు పెంచి కటాఫ్ డేటును తొలగించి అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఇస్తానని వాగ్దానం చేశారని గుర్తు చేశారు.ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ బీడీ కార్మికులకు చేసిన వాగ్దానాన్ని అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు.బీడీ కార్ఖానాలు కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా సరిగా నడవడం లేదని దానితో కార్మికులకు సరిపడా పని లేక వారి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులతో పాటు బీడీ ప్యాకర్స్,నౌకర్ స్టాప్, నెలసరి ఉద్యోగులు,గంపా వాలా,చాటన్ వాల,బట్టీ, కమిషన్ దారులు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ :4016 రూపాయాలు జీవనభృతిని వెంటనే చెల్లించాలని లేనియెడల అసెంబ్లీని కూడా ముట్టడిస్తామని బి.మల్లేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం అధ్యక్షులు పడాల శంకర్,కార్యదర్శి సుల్తాన్ సాయిలు,ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్లు పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి,ఐ ఎఫ్ టీ యూ నాయకులు డి.పోశెట్టి,బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వి.గంగామణి,శోభ,బుజ్జి, అనిత,కళావతి, తులసి, పద్మ, గోదావరి తదితరులు అధిక సంఖ్యలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా చైతన్య సాహిత్య కుసుమం దాశరధి

**సిరికొండ, జులై 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నిజాం నిరంకుశ పాలనను, తన రచనలతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్య పరిచిన సాహిత్యకుసుమం దాశరధి కృష్ణమాచార్య అని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య అన్నారు. తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు రచయిత, కవి,వాగ్గేయకారుడు దాశరధి కృష్ణమాచార్యుల 99వ జయంతిని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించనైనది. మొదటగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలంకరించి నివాళులర్పించనైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ పోరాటాల ఖిల్లా కాకతీయులు ఏలిన నాటి ఓరుగల్లు నేటి మహబూబాబాద్ జిల్లాలో జన్మించిన దాశరథి కృష్ణమాచార్య చెరసాలలు సైతం తన గొంతుకను కలలను ఆపలేవని కారాగారంలో జైలు గోడల లోపల బొగ్గుతో – " మా నిజాం రాజు తరతరాల బూజు " అని రాసి నిరసించి, "ఓ నిజాము పిశాచమా కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడినీ, తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ.. ఎముకల్ మసి చేసి పొలం దున్ని భోషనములన్ నవాబునకు స్వర్ణము నింపినది రైతులదే..." అని నినదించిన ప్రజా కవియని, తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం, విముక్తి ఉద్యమంలో నైజాం నవాబునెదిరించి విప్లవ చైతన్య మూర్తియైనాడు. భూస్వాములు, దొరలు ఆగడాల ఆటకట్టించాలనీ, రైతుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసి తానొక విప్లవ కార్యకర్తనే కాదు విప్లవ కావ్యకర్తగా ప్రజలతో మమేకమై గిరిజనగూడేలలో, లంబాడీ తండాలలో, దళితవాడలలో తిరిగి, గ్రామాలలో రైతు, కూలీలను కలిసి ఉద్యమకార్యకర్తగా పనిచేసాడు. తన కలం, గళం ప్రజలకొరకే అంకితం చేసిన మహనీయుడు దాశరథి అని అన్నారు. దాశరథి రాసిన దీశాలి, అగ్నిధార రుద్రవీణ ఆణిముత్యాల్లాంటి రచనలని తెలంగాణ మలిదశ ఉద్యమంలో సైతం చైతన్య ప్రతీకలుగా నిలిచాయన్నారు. స్వరాష్ట్ర ఉజ్వల ప్రగతికి ప్రతి పౌరుడు భాధ్యతాయుతంగా తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించి అమరవీరుల కలలు సాకారం అవ్వడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.




## తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నిజామాబాద్,జులై 22 (ప్రజా జ్యోతి (బ్యూరో):**

తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు కార్యవర్గంలో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడిగా బద్ద సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రొండ్ల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలిగా వెంగర్తి రాణి, కోశాధికారిగా పెద్దోళ్ళ ముత్యం, ఉపాధ్యక్షులుగా పి జ్యోతి, కర్క సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శులు అబ్బవ్వ, సాగర్, సహాయ కార్యదర్శులుగా బిల్లా పవన్, షాహిన్ అఫ్రిది, గౌరవ సలహాదారులుగా సాయిరాం, రాజశ్రీ, చంద్రమోహన్ సభ్యులుగా జమున, చరణ్, చెరుకు నవీన్, ప్రవీణ, గంగాధర్, సలీం తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. తమపై నమ్మకంతో పదవి బాధ్యతలను అప్పగించిన వికలాంగ సోదర సోదరీమణులకు ధన్యవాదాలు తెలియజేశారు. తమకప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## లండన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర

**నిజామాబాద్,జులై 22 (ప్రజా జ్యోతి (బ్యూరో):**





నగరంలోని లండన్ కిడ్స్ పాఠశాలలో సోమవారం బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మౌనిక మెహర్ మాట్లాడుతూ.... విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నపూర్ణ,రమ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో పలువురు బదిలీలు

**రెంజల్ (ప్రజా జ్యోతి జులై 22 :** మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలువురులు బదిలీ అయినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటనలు తెలుపుతూ... మండల ఎంపీవోగా పనిచేసిన గౌస్ఉద్దీన్ ను ముపక్ల్ మండలానికి, సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన లక్ష్మిని జిల్లా పరిషత్ కు, అటెండర్ గా పనిచేసిన సురేష్ ను జిల్లా పరిషత్ కు, జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన మమ్మద్ హుస్సేన్ జిల్లా పరిషత్ కు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులలో ఆరుగురు బదిలీ అయినట్లు ఎంపీడీవో తెలిపారు. రెంజల్ మండలంలో ముగ్గురు స్థానాలను మారగా, మరో ముగ్గురు వివిధ మండలాలకు వెళ్లినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

# బ్యాంక్ సిబ్బంది కోసం వడిగాపులు కాస్తున్న రైతులు

**ఎడపల్లి,జూలై 22 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ భూమి కలిగి ఉన్న ప్రతిరైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేశారు.ఈ సందర్భంగా రైతులు రుణమాఫీ అయ్యిందా లేదా అని తెలుసుకోవడానికి రైతులు బ్యాంకులకు పరిగెడుతున్నప్పటికీ సమయపాలన పాటించకుండా బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు.రుణమాఫీ ప్రకటించినప్పటికీ ఎడపల్లి మండల రైతులు మండల పరిధిలో గల బ్యాంకుల వద్ద బారులు తీరుతున్నారు.సోమవారం ఉదయం బ్యాంకులకు చేరుకున్న రైతులుహొ అధికారుల కోసం ఎదిరి చూస్తున్నారు.బ్యాంక్ మేనేజర్లు,ఫీల్డ్ ఆఫీసర్లు,క్యాష్ ఇయర్లు, మిగతా బ్యాంక్ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు.బ్యాంకులకు వెళ్లిన రైతులు,మహిళా రైతులకు బ్యాంకు సిబ్బంది సరైన సమాధానం చెప్పడం లేదని మహిళ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను,మహిళ రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. సంబంధిత బ్యాంక్ అధికారులతో పాటు




మండల స్థాయి సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని,బ్యాంక్ మేనేజర్లతో పాటు సిబ్బంది సమయపాలన పాటిస్తూ రైతులకు తమ వంతు సేవలను అందించాలని కోరారు.

# మొక్కలు నాటుతున్న లైన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి సభ్యులు

**బోధన్,జులై 22 (ప్రజా జ్యోతి):**

వన మహోత్సవంలో భాగంగా ఎడపల్లి మండలంలోని వృద్ధాశ్రమంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ప్రతినిధులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు,చెట్లు మానవ మనుగడకే ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో లైయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ప్రతినిధులు ప్రకాష్ రావు, మెర్సి,పుష్పలత,తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థులకు ఐ.యు.ఐ చికిత్స విధానంపై అవగాహన సదస్సు

**వైద్య సదస్సులు నిర్వహించడం అభినందనీయం...**
**రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో ఐయూఐ సదస్సు విజయవంతం...**
**డా. బంగారు స్వామి,డా.బంగారి రజనీ ప్రియదర్శిని**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** సీనియర్ గైనకాలజిస్ట్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులకు ఐ.యు.ఐ చికిత్స విధానం గురించి అవగాహన సదస్సు సోమవారం స్థానిక రెనే హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతిమ వైద్య కళాశాల గైనకలాజి డిపార్ట్మెంట్ హెచ్ఓడి డా.సత్యాప్రభ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సదస్సులో వైద్య విద్యార్థులకు ఐయుఐ చికిత్సా విధానం గురించి డా.బంగారి రజనీ ప్రియదర్శిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు, డా.రాజేందర్ మగవారిలో ఇన్ఫర్టిలిటి చికిత్సా విధానాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఐయుఐ ల్యాబ్ నిర్వహించడానికి ఉండవలసిన పరికరాలు, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు కలిగి ఉండాలి అన్న విషయాల గురించి విద్యార్థులకు తెలియచేయడం జరిగింది, డా.అవనిజ మాట్లాడుతూ ఈయొక్క ఐవిఎఫ్ చికిత్సా విధానం లో ముఖ్యంగా పేషెంట్ కౌన్సెలింగ్ అంటే



చికిత్సా విధానం పట్ల వారికి సరైన అవగాహన కల్పించడం అనేది ముఖ్యమైన అంశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి గారు మాట్లాడుతూ ఐవీఎఫ్ చికిత్స అందించడంతో పాటు వైద్య విద్యార్థులకు దీనిపట్ల ఇలాంటి వైద్యా సదస్సులు నిర్వహించడం అనేది అభినందనీయం అని అన్నారు. ఈ సదస్సులో సీనియర్ స్త్రీల వైద్య నిపుణురాలు డా.ఆది శ్రీదేవి, డా.మౌనిక, ప్రతిమ, చలిమెడ వైద్య విద్యార్థులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 91 ఫిర్యాదులు

**నిజామాబాద్, జూలై 22 ప్రజా జ్యోతి (బ్యూరో) :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.









# శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థికి కరాటే లో గోల్డ్ మెడల్

**పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్**

**జమ్మికుంట,జూలై22( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం లో 3వ తరగతి చదువుతున్న మంద నిహాల్ కి ఆదివారం రోజున హైదరాబాదులో జరిగినటువంటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటి లో ఎల్లో బెల్టులో గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తెలిపినారు.ఈ సందర్భంగా కరాటే లో శిక్షణ ఇచ్చిన మాస్టర్ సుంకరి యాదయ్య ను,మెడల్ సాధించిన నిహాల్ ను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆచార్య బృందం ను, ప్రబంధ కారిణి సభ్యులను సమితి సభ్యులు అభినందించారు.

# పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ ని నియమించండి

**ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్**
**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 40 రోజులు గడిచినప్పటికీ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించకపోవడం బాధాకరమని వెంటనే అన్ని పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించి పాఠశాలల్లో పారిశుధ్య మెరుగుదలకు తోడ్పడాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కొత్తపల్లి మండలంలో జిల్లా సభ్యత్వ కాంప్లెయిన్ లో ఆయన పాల్గొని మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులచే సభ్యత్వం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ చాలా ఇబ్బందిగా మారిందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బదిలీ కాబడి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పాఠశాలల్లోని ఖాళీలను ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో భర్తీ



చేయాలని, పెండింగ్లో ఉన్న డి.ఎ. లను సత్వరం చెల్లించాలని, జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, లీవ్ ఎన్కాష్మెంట్, పెన్షన్ తదితర ఆర్థిక బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు మహాదేవుని నారాయణస్వామి, వెలిచాల వెంకటస్వామి,జిల్లా మండల నాయకులు హాజీ పాషా మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నగరంలోని భారతీయ విద్యా కేంద్రం ఉన్నత పాఠశాల 1988-89 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సుమారు మూడున్నర దశాబ్దాల అనంతరం ఒక చోట కలిసిన మిత్రులంతా ఆనందంగా గడిపారు. 35 ఏళ్ల అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులంతా ఒకరికొకరు యోగక్షేమాలు, ప్రస్తుత పరిస్థితులపై తెలుసుకున్నారు. చిననాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో జరిగిన అల్లరి పనులను నెమరువేసుకున్నారు. ప్రస్తుత సమాజ పోకడలతో బిజీ బిజీగా ఉన్న జీవన గమనాలను మరిచి బాల్య మిత్రులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించుకుని, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్ రావు, మునీందర్, ప్రభాకర్, రమేష్, రామలింగారెడ్డి, కొమురయ్య, రంగాచారి, పూర్వ విద్యార్థులు కట్ట శ్రీనివాస్, సిరిపురం కాశీనాథ్,రాచమల్ల శ్రీనివాస్, గంప మహేష్, కక్కిరాల సతీష్, రావుల సత్యనారాయణ, కొండా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.